# ఊర్వశి

(నృత్య నాటిక)



వారణాసి నాగలక్ష్మి

# ఊర్వశి

## (నృత్యనాటిక)

వారణాసి నాగలక్ష్మి

**వారణాసి పబ్లికేషన్స్**

హైదరాబాద్

# Urvasi

(Nritya Natika)

By Varanasi Nagalakshmi

First Published: December, 2014

© Author

Address:
Varanasi Nagalakshmi,
85, Primrose, Gachibowli,
Hyderabad- 500032
Ph. No. 09490751575
email.varanasi.nagalakshmi@gmail.com
Blog. vanalakshmi.blogspot.in

Copies: 500

Book Publishing Works:
Jyothivalaboju
jyothivalaboju@gmail.com
Phone: 80963 10140

*Cover design:*
Varanasi Nagalakshmi

*DTP & Typesetting:*
K. Ravi Prabha
Ph: 96666 08835

*Printed at:*
Himalaya Graphics
Chikkadpally, Hyderabad.
Ph: 6555 2357

*Books available at:*
***Navodaya***, 040-24652387

Telugu Book House, 9247446497

# ఇతివృత్తం - కథా సారాంశం

## SCENE - I

నారాయణముని గొప్ప తపస్వి. భగవత్సాక్షాత్కారాన్ని కోరి మోక్ష సాధన లక్ష్యంగా నిష్ఠగా తపస్సు చేసుకుంటూ వుంటాడు. ఇంద్ర పదవిని ఆశించి తపస్సు చేస్తున్నాడేమో అన్న భయంతో దేవేంద్రుడు, తపోభంగం కావించమని రంభను పంపిస్తాడు. నారాయణముని చలించకపోగా, తన ఊరువునుండి మరో అప్సరస ఊర్వశిని సృష్టించి, రంభకు దీటుగా నిలబెడతాడు. రంభ, ఊర్వశి – ఇద్దరూ పోటీపడి నృత్యం చేస్తారు. రంభ రాజసం ఓడిపోతుంది. ఇంద్రుడు తాపసిని క్షమించమని ప్రణమిల్లుతాడు. నారాయణ ముని క్షమించి ఊర్వశిని స్వర్గాధిపతికి కానుకగా ఇస్తాడు.

## SCENE - II

దేవేంద్రలోకంలో ఇంద్రుడు, శచీదేవి కొలువై యుంటారు. యక్షులు, గంధర్వులు, అప్సరసలతో సభ నిండుగా ఉంటుంది. భరత మహాముని అప్సరసలకు నాట్యరీతులు వివరించి, నాట్యం నేర్పిస్తుంటాడు. నాట్యం చేస్తున్న ఊర్వశి మనస్సు తడబడుతుంది. తాళం తప్పుతుంది. భరతుడు కోపంతో – భూలోకంలో పుట్టిన నీకు మట్టివాసన పోలేదు. అక్కడికే వెళ్లి ప్రక్షాళన చేసుకుని రమ్మని శపిస్తాడు.

## SCENE - III

ఖిన్న మనస్కురాలై భూలోకానికి దిగివస్తున్న ఊర్వశి కింద కనిపిస్తున్న పచ్చని చెట్లనూ, నదులనూ, కొండలనూ, ప్రకృతిలోని వైవిధ్యాన్నీ చూసి పరవశిస్తుంది. పులకించిన మనసుతో ఆ అందాల్ని ఆస్వాదిస్తూ కిందికి వస్తుంటే 'కేశి' అనే రాక్షసుడు ఆమెను మోహిస్తాడు. తనతో రమించమని

కోరతాడు. ఊర్వశి తిరస్కరించగా బలాత్కరించబోతాడు. అప్పుడు అటు వైపుగా వస్తున్న చక్రవర్తి పురూరవుడు కేశితో పోరాడి గెలిచి, అతన్ని తరిమేస్తాడు. ఊర్వశి పురూరవుడికి ప్రేమతో, కృతజ్ఞత తెలుపుతుంది.

# SCENE - IV

ఊర్వశీ పురూరవులు పరస్పరం ఆకర్షితులై ప్రేమించుకుంటారు. ఊర్వశి పురూరవుడికి ప్రేమ అంటే పరస్పర ఆత్మార్పణ అనీ, అది వ్యామోహానికీ, కామదాహానికీ అతీతమైనదనీ తెలుపుతుంది. రాజునన్న అహంభావం ఉన్నంతకాలం దైవికమైన ప్రేమ అనుభవంలోకి రాదని చెప్తుంది. ప్రణయ శృంగారాలలోని రసతత్త్వాన్ని ఇద్దరూ పంచుకుని పరవశిస్తారు.

# SCENE - V

ఊర్వశి లేని దేవేంద్ర సభ చిన్నబోతుంది. రంభ, మేనక, తిలోత్తమ మొదలైనవారు ఆమె లేని లోటుని దేవేంద్రునికి ఎత్తి చూపుతారు. ఊర్వశి శాపవిముక్తురాలయిందని చెప్పి, స్వర్గానికి తిరిగి తీసుకురమ్మని అప్సరసలను భూలోకానికి పంపిస్తాడు దేవేంద్రుడు. 'తనకు రావాలని లేదనీ, భరతుడి శాపం తనకు వరంగా మారిందనీ – ప్రేమ ఉన్న చోటే స్వర్గమనీ – జీవంతో తొణికిసలాడే భూలోకమే తన స్వర్గమనీ, పురూరవుడే తన సర్వస్వమనీ' ఊర్వశి వారి అభ్యర్థనను తోసిపుచ్చుతుంది. ఊర్వశీపురూరవుల ప్రణయగీతంతో నాటిక ముగుస్తుంది.

# ఊర్వశి

## (నృత్యనాటిక)

**(Duration 90 mts.)**

## విఘ్నేశ్వర ప్రార్థన

శ్లోకం: 1. వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥

2. విఘ్నేశా తవ చరణం విఘ్న వినాయక మమ శరణం
గంగాధర హర, గౌరీ మనోహర గిరిజాతనయా తవ చరణం
మూలాధారా మోదక హస్త మోక్షదాయకా తవ చరణం
జ్ఞానాధారా జ్ఞానవినాయక నటన వినోదా మమ శరణం ॥

## సరస్వతీ ప్రార్థన

వాణీ పరాకు గీర్వాణీ పరాకు
వీణా విమోహన పాణీ పరాకు
సంగీత సాహిత్య న్యాయాది సాహిత్య
జగతీ పరిపాలించు జననీ పరాకు
"ఊర్వశి" కావ్యగీతి నాట్యా -
తుల్యానంద ప్రదాదేవి పరాకు

### (ఇష్టదేవతా ప్రార్థన)

### సంధివచనం

అని ఇష్టదేవతా ప్రార్థనాంతరంబు, కల్పతరు ప్రతిరూపంబుగా, నేడిట సమావిష్టంబయిన పెద్దల, రసజ్ఞుల, పండితుల, సహృదయుల సముదాయముతో కూడుకున్న విస్తృత విశాల సభాసరస్వతికి నమో

వాకంబులర్పించి "ఊర్వశి" యను మధుర కథానిబద్ధ కావ్యగీతి నాట్య ప్రబంధమునకు ఆరంభమెట్టిదనిన...

(తపోదీక్షలో ఉన్న నారాయణ ముని పద్మాసనంలో కూర్చుని ఓంకారాన్ని జపిస్తుంటాడు. ముందు కొంచెం పైశృతిలో, తర్వాత మంద్రంగా ఓంకారం వినిపిస్తుంది.)

ఓం.... ఓం.... ఓం.... ఓం

## నారాయణముని ప్రవేశ దరువు

ఇతడే ఇతడే నారాయణముని మహిమాన్వితుడు మహాతపస్వి
అన్నపానముల త్యజియించి, ఆ భగవంతుని కోరి వరియించి
వేయి నామముల విష్ణుమూర్తిని సాకారముగ సాక్షాత్కరింపుమని
మోక్షకామియై మైమరచి తపోదీక్ష వహించిన దివ్యతేజుడు ॥ఇతడే॥
ఓం.... ఓం.... ఓం.... ఓం

సర్వం నారాయణం. నరుని నరనరమందు నర్తించు జీవం
జీవకోటిని నడిపించు తేజం.... సృష్టి స్థితి లయ కారణభూతం
అభీష్టసిద్ధిని అందించు మంత్రం... సర్వం నారాయణం!
(నారాయణముని కళ్ళు తెరచి అభినయిస్తాడు.)

### పాట (1)

ప॥ నారాయణా! నీ చరణ కమలాలు
శరణంటి కరుణామయా !
నారాయణా! నీ నామస్మరణమే
మోక్షమొసగు సన్మార్గమయా! ॥

చ॥ ఇహమందు రుచి లేదు - దేహ
స్థితిగతుల స్పృహ లేదు
నరుల నృపాలుర నుతియించలేనయ్య
సురలోక సౌఖ్యాలు సుతరాము వలదయ్య ॥

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Urvashi**

* * *